ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 22.01.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ సంస్థతో దావోస్ లో అవగాహన కుదుర్చుకుంది.
2. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.
3. హైదరాబాద్ పరిసరాల్లో భూకబ్జాల నుంచి స్థలాలను పరిరక్షించడానికి మానవ హక్కుల సంఘం లోకాయుక్తాను న్యాయం కోరతామని లోక్ సభ సభ్యుడు ఈటల రాజేందర్ చెప్పారు.
4. దేశీయంగా బొగ్గు ఉత్పత్తిని పెంచడంతో పాటు ఆ రంగంలో స్వయం సంవృద్ధి సాధించేందుకు సంస్కరణలు తీసుకొస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

---------------------

**సీఎం దావోస్**

రాష్ట్రంలో అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ సంస్థతో అవగాహన కుదుర్చుకుంది. ఈ క్లస్టర్ ఏర్పాటుకు ఆ సంస్థ 10 వేల కోట్ల  రూపాయలు పెట్టుబుడులు పెడుతుంది. 400 మెగా వాట్ల సామర్థ్యం గల ఈ సెంటర్ ఏర్పాటైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా 3 వేల 600 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయల అభివృద్ధిలో ఈ సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు చెప్పారు.  మరొ వంక దావోస్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం ఈ రోజు సన్ పెట్రో కెమికల్స్, **JSW** గ్రూప్, మిత్రా ఎనర్జి, బ్లాక్ స్టోన్, టిల్ మన్ గ్లోబల్ హోల్డింగ్స్ తదితర ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతుంది.

**PN**

-------------------

**అర్బన్ మొబిలిటీ:**

అర్బన్ మొబిలిటీ లో మౌలిక సదుపాయాలూ, సుస్థిరత, అందుబాటు, సమ్మిళిత ధోరణి అనే నాలుగు అంశాలు అత్యంత కీలకమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో ఏర్పాటయిన CII సమావేశంలో మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీ గా తీర్చి దిద్దాలనుకుంటున్నట్లు చెప్పారు. వేగం, పచ్చదనం, తక్కువ ఖర్చు అనే అంశాలపైనే ఇది ఆధారపడుతుందని అభిప్రాయపడ్డారు.

**MSL**

---------------------------

**మంత్రి ఉత్తమ్ కుమార్ కరీంనగర్ పర్యటన**

అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇతర పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకాలకు ఇప్పటి వరకు దరఖాస్తు చేయలేని వారు మళ్లీ సమర్పించవచ్చని అన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రేణిగుంటలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ.. గ్రామ సభల్లో నాలుగు పథకాలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 40 వేల రేషన్‌కార్డులు మాత్రమే జారీ అయ్యాయని, తమ సంవత్సర పాలనలోనే పెద్ద సంఖ్యలో జారీ చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులున్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లకు 5 లక్షల రూపాయల వంతున, రైతు భరోసా కింద ఎకరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

**పీటీసీ/కరీంనగర్**

---------------------------

**ఈటల రాజేందర్:**

హైదరాబాద్ సమీపంలో ఏకశిలానగర్ ఘటన నేపద్యంలో పేదల భూములు కాపాడేందుకు మానవ హక్కుల సంఘాన్ని, లోకాయుక్తను న్యాయం కోరతామని మల్కాజ్ గిరి లోక్ సభ సభ్యులు ఈటల రాజేందర్ చెప్పారు. హైదరాబాద్ లో ఆయన ఈ రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్, ప్రాంతాలలో

వేలాది ఎకరాలలో  పేదల ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని అన్నారు. పేదల భూములను బలవంతంగా లాక్కోనేందుకు రివెన్యూ, పోలీసు, స్థానిక అధికారులు కలసి పని చేస్తున్నారని, రాజేందర్ ఆరోపించారు. ప్రభుత్వం పాత లే అవుట్లను పునః పరిశీలించి, ప్లాట్ల ను వ్యవసాయేతర భూములుగా ప్రకటించి అసలు హక్కుదారులకు న్యాయం చేయాలని డిమాండు చేశారు. ధరణి పోర్టల్ లోపాల కారణంగా ఇలాంటి సమస్యలు పెరిగాయని, ప్రజల ప్రాణాలకు, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించె బాధ్యత ఉందన్నారు. భూముల అక్రమ కొనుగోళ్ళకు పాల్పడిన వారిపై, వారికి సహకరించిన వారిపై కేసులు పెట్టాలని రాజేందర్ డిమాండ్ చేశారు.

**MSL**

-----------------------------------

**ఓటర్ల దినోత్సవం**

హైదరాబాద్ లో  ఈ  నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తామని  రాష్ట్ర ఎన్నికల ముఖ్య కమిషనర్  సుదర్శన్ రెడ్డి తెలిపారు.  అన్ని జిల్లాల్లోఈ కార్యక్రమం నిర్వహించి  ఓటు హక్కు పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఎన్నికల  అధికారులకు సూచించారు. హైదరాబాద్ లో జరిగే ప్రధాన కార్యక్రమానికి గవర్నర్  జిష్ణుదేవ్  వర్మముఖ్యఅతిథిగా హాజరవతారని ఆయన తెలిపారు.

**డెస్క్**

--------------------

**మహిళలకు విద్యుత్ ప్లాంట్లు**

రాష్ట్రంలో మహిళా స్వయం సంఘాలకు, గిరిజన రైతులకు లబ్ధి కలిగేలా ప్రభుత్వం సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తుందని ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా చెప్పారు. జిల్లాకు రెండు మెగావాట్ల సామర్ధ్యం గల ప్లాంట్ల వంతున 32 జిల్లాల్లో 64 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లు ఇందిరా మహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటవు తాయని చెప్పారు. ఆ మేరకు నిన్నహైదరాబాద్ లో జరిగిన సమావేశం నిర్ణయిం చింది.

**డెస్క్**

--------------------

**కాళేశ్వరం**

గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును కమీషన్ల కోసమే చేపట్టిందని, ప్రజాధనం పెద్ద ఎత్తున దుర్వినియోగం అయిందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ ఆరోపించారు. ఆ నిధులతో రాష్ట్రంలోని పేదలందరికి ఇళ్లు కట్టించే అవకాశం ఉండేదని అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఇందిరమ్మ నమూన గృహానికి ఆయన ఈ రోజు శంకుస్థాపన చేశారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**పీటీసీ/మంచిర్యాల**

--------------------------------

**కరీంనగర్ .. భేటీ బచావో భేటీ పడావో**

భేటీ బచావో భేటీ పడావో పథకం ప్రారంభమై నేటితో పది సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంలో కరీంనగర్ జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి సంబంధిత పోస్టర్ ను ఆవిష్కరిం చారు. జిల్లా అధికారులు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కరీంనగర్ జిల్లా మహిళా సంక్షేమ అధికారి సబిత మాట్లాడుతూ,...

**--------బైట్----------**

**పీటీసీ....కరీంనగర్**

---------------------------------

**తెలంగాణ హస్త కళలు**

హస్తకళ అభివృద్ధి కోసం నియోజకవ ర్గానికి జిల్లాకు ఒకటి చొప్పున శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని రాష్ట్ర హస్తకళల అభవృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ చెప్పారు. నిర్మల్ కొయ్య బొమ్మల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**పీటీసీ/నిర్మల్**

-------------------------------

**కిషస్ రెడ్డి**

దేశీయంగా బొగ్గు ఉత్పత్తిని పెంచడంతో పాటు ఆ గనుల రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు వీలుగా సంస్కరణలు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని ఆ శాఖ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఈ రంగంలో సమగ్ర మార్పులు, సంస్కరణలు తేవడానికి రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే మొదటగా ఒడిశాలోని కోణార్క్ లో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించామని చెప్పారు. దేశ

అవసరాలకు మేరకు బొగ్గు ఉత్పత్తిని పెంచుతూనే, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవలసి ఉందని అన్నారు.

**డెస్క్**

---------------------

**రోడ్డు ప్రమాదం ఐదుగురి మృతి**

కర్ణాటకలోని రాయచూర్ జిల్లా సింధనూరు ఈ రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు విద్యార్థులు, వాహనం డ్రైవర్ మరణించారు.కర్నూలు జిల్లా మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన విద్యార్థులు రఘునంధనతీర్థ ఆరాధ నోత్సవాలకు వెళ్తు తుండగా వాహనం టైర్ పంక్చరై బోల్తాపడడంతో అయిదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరొకందరు గాయపడ్డారు.

**డెస్క్**

-------------------------

**గ్రామసభలు...రాజన్న**

రాజన్నసరిసిల్ల జిల్లాలోని 75 గ్రామ పంచాయతీలలో, 18 మున్సిపల్ వార్డులలో నిన్న93 సభలు జరిగాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు అందాయని, వాటిని పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు.

**పీటీసీ.... రాజన్నసిరిసిల్ల.**

-------------------------

**కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో నిన్న మొదటి రోజు నిర్వహించిన 145 గ్రామ, 23 వార్డు సభల్లో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం మొత్తం 13 వేల 787 దరఖాస్తులు అందాయని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. గత రాత్రి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలియజేశారు.

**పీటీసీ/కామారెడ్డి**

---------------------------

**చలి**

రాష్ట్రంలో చలితీవ్రత పెరుగుతోంది. కొన్నిజిల్లాల్లో మరో రెండు రోజులు ఇదే పరిస్థితి కొనసాగవచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలలోపు, ఉమ్మడి నిజామాబాద్, వరంగల్ రంగారెడ్డి జిల్లాల్లో 15 డిగ్రీలు నమోదయ్యేఅవకాశం ఉందని పేర్కొంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రత సగటున 9.1 డిగ్రీగా నమోదైంది. ఆసిఫాబాద్ జిల్లాలోని ఐదు మండలాల్లో 10 డిగ్రీల కంటే తక్కువ నమోదైంది.

**డెస్క్/పీటీసీలు**

----------------------

**కవిత**

భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కె. కవిత ఈ రోజు యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. రాష్ట్రంలోని అతిపెద్ద పుణ్య క్షేత్రమైన దీనిని కెయ చంద్రశేఖర్ రావు ప్రభుత్వం 12 వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిందని గుర్తి చేశారు.

**పీటీసీ/యాదాద్రి**

---------------------------

**అగ్నిమాపక కేంద్రం- ఆసిఫాబాద్**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక శాఖకు కొత్తగా మంజూరైన అగ్నిమాపక వాహనాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ప్రారంభించారు. ఆపద సమయాల్లో దూరభారం తగ్గి తక్షణం స్పందించేలా జిల్లాలో మరో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీకాంత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పీటీసీ/ఆసిఫాభాద్**